ప్రజాశక్తి
ఆదివారం 24 డిసెంబర్ 2023 5 కర్నూలు

ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు, రైతులు

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే వీధుల్లో తిరగలేరు

- మంత్రులు, ఎమ్మెల్యేలకు సిపిఎం హెచ్చరిక - అంగన్వాడీల సమ్మెకు మద్దతు

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

అంగన్వాడీ కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చకపోతే మంత్రులను, ఎమ్మెల్యేలను గ్రామాల్లో పట్టణాల్లో వారి పర్యటనలను అడ్డుకుంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి, నగర కార్యదర్శులు రాజశేఖర్, రాముడు హెచ్చరించారు. ధర్నా చౌకలో సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్మికుల పోరాటానికి వారు సంఘీభావం తెలిపి మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి అంగన్వాడీ కార్మికులకు తాను అధికారంలోకొస్తే అందరికంటే మెరుగైన వేతనం ఇస్తామని ఇచ్చిన హామీ తుంగలో తొక్కాడని వారు విమర్శించారు. అంగన్వాడీ పోరాటాన్ని విచ్చినం చేయడం కోసం అనేక రకాల కుట్రలు, కుతంత్రాలు చేయడం దుర్మార్గమైన చర్య అని, సచివాలయ ఉద్యోగులను అంగన్వాడీ సెంటర్లను తెరవడానికి పంపించడం దారుణమని, ఉద్యోగుల మధ్య తగాదా పెంచే కార్యక్రమం తప్ప మరొకటి కాదనివారు తెలిపారు. 90 శాతం అంగన్వాడి సెంటర్లు నడుస్తున్నాయని అబద్ధపు ప్రచారాన్ని కల్పించే ప్రయత్నం చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఐదు సంవత్సరాలు పనిచేసే ఎమ్మెల్యేలకు ఎంపీలకు లక్షల రూపాయలు జీతాలు ఎందుకని ప్రశ్నించారు. ఉదయం లేచినప్పటి నుంచి సాయంత్రం దాకా ప్రభుత్వానికి సంబంధించిన అనేక రకాల సేవలు అంగన్వాడీ కార్యకర్త ద్వారా ప్రభుత్వాలు చేయించుకుని వారికి నామమాత్ర వేతనం ఇవ్వడం సరైన పద్ధతి కాదని, కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన

అంగన్వాడిల సమ్మె 12వ రోజు ధర్నా చౌక్ వద్ద జగన్మోహన్ రెడ్డి దుర్మార్గ పాలనను చూడలేక కళ్లకు నల్ల గుడ్డతో గంతలు కట్టుకొని నిరసన తెలియజేశారు. సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు, ఎఐటియుసి నగర అధ్యక్షులు రామాంజనేయులు అధ్యక్షత వహించారు. అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా సిపిఎం జిల్లాకార్యదర్శి డి. గౌస్ దేశాయ్, సిఐటియు రాష్ట్ర శ్రామిక మహిళ నాయకులు పి. నిర్మల, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.డి అంజిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం జిల్లా నాయకులు జె.ఎన్.శేషయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప, సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు, ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్, ఐద్వా నగర కార్యదర్శి కె.అరుణ మద్దతు తెలిపారు. సిఐటియు ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి ఎం.విజయ్, న్యూ సిటీ కార్యదర్శి సి.హెచ్ సాయిబాబా, సిఐటియు చిన్న వ్యాపార సంఘం నగర కార్యదర్శి ఎస్.ఎం.డీ.రఫీ, సిఐటియు నగర నాయకులు ఎస్ఎండి రఫీ, బి.రామకృష్ణ, ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్, సిఐటియు అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు రేణుకమ్మ, బాలదుర్గమ్మ సౌభాగ్యమ్మ, ధనలక్ష్మి, ఎఐటియుసి అంగన్వాడి జిల్లా నాయకులు చౌడేశ్వరి, రుక్మిణి, సరస్వతి పాల్గొన్నారు.

సమ్మెనుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయి

గూడూరు : అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గూడూరులో 12 రోజుకు చేరుకుంది. ఈరోజు గూడూరులో సచివాలయాల ఉద్యోగులు అంగన్వాడి సెంటర్లను నిర్వహిస్తున్నారని తెలుసుకొని సిఐటియు ఆధ్వర్యంలో, అంగన్వాడి కార్మికులు గూడూరు పట్టణంలోని 2, 3, 4, 5, సచివాలయాలను ముట్టడించారు. అంగన్వాడీ కార్మికులు రెండు బృందాలుగా విడిపోయి ఒక బృందం రెండు, మూడు సచివాలయాలకు తలుపులేసి అంగన్వాడీలు సుమారు రెండు గంటల పాటు బైఠాయించారు. మరొక బృందం 4.5 సచివాలయలను ముట్టడించి అధికారులను నిలదీశారు. ర్యాలీగా వెళ్లి పట్టణంలోని అంగన్వాడి సెంటర్లకు అంగన్వాడీ కార్మికులు తాళాలు వేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ మాట్లాడుతూ..... అంగన్వాడీలు 12 రోజులకు సమ్మె చేస్తున్న కూడా పట్టించుకోకుండా సచివాలయ ఉద్యోగులతో సెంటర్లను నిర్వహించడం దుర్మార్గపు చర్యలన్నారు. అంగన్వాడీలు సమ్మెలో కూర్చుంటే సచివాలయ ఉద్యోగులతో సెంటర్ తాళాలు పగలగొట్టించారని తెలిపారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్, మండల అధ్యక్షుడు గుంటప్ప, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన చేపడుతున్న అంగన్వాడీలు

తుగ్గలి మండలాన్ని

కరువుగా ప్రకటించాలి

- రైతులు, ప్రజలతో భారీ ప్రదర్శన - టిడిపి, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ మద్దతు

ప్రజాశక్తి-తుగ్గలి

అత్యంత వెనుకబడిన తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని శనివారం మధ్యాహ్నం వివిధ గ్రామాలకు చెందిన రైతులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ర్యాలీ నిర్వహించారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేంతవరకు తమ ఆందోళన ఆగతంటూ రైతులు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పత్తికొండ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కెఇ. శ్యాంబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబిరసూల్, సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్ మాట్లాడారు. నిత్యం కరువు కాటకాలతో ఉన్న తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ఎందుకు ప్రకటించలేదో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఉండకపోవడంతో ఇప్పటికే రైతు కూలీలు వ్యవసాయ కూలీలు సుదూర ప్రాంతాలకు వలస వెళ్లారన్నారు. కరువు మీద కరువు విలయ తాండవం ఆడుతుండడంతో మండలంలోని కూలీలు వలసలు వెళ్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం కరువు మండలంగా ప్రకటించ లేదన్నారు. ఇప్పటికే రైతులు పంటలు చేతికి రాక పోవడంతో ఉన్న పశువులను కూడా అమ్మే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత జూన్ నుండి సెప్టెంబర్ వరకు వర్షం సక్రమంగా పడలేదన్నారు. అయినా తుగ్గలిని కరువు మండలంగా ప్రకటించలేదన్నారు. ఇప్పటికయినా తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. మాజీ జడ్పి ఛైర్మన్ బత్తిన వెంకట రాముడు, మనోహర్ చౌదరి, టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, రైతు సంఘం నాయకులు రంగరాజు, కొండారెడ్డి, శ్రీనివాసులు, ఉమామహేష్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు.

'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేయాలి

- ఇన్‌ఛార్జీ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఇన్‌ఛార్జీ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక అవుట్‌డోర్ స్టేడియంలో 'ఆడుదాం ఆంధ్ర'లో భాగంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జీ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య హాజరయి మాట్లాడారు. జిల్లాలో 'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 26 నుంచి ప్రారంభం కానున్న 'ఆడుదాం ఆంధ్ర'పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. టెన్నికాయిట్, యోగా కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. 3కె మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. డిఇఒ రంగారెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ ఎస్.శ్రీనివాసరావు, రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి యోగాచార్య అవినాష్ శెట్టి, యోగా సాధకులు పాల్గొన్నారు.

యోగా నిర్వహిస్తున్న ఇన్‌ఛార్జీ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

సడలని సంకల్పం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

వారి సమ్మెను నిలిపివేయాలని ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నుతున్నా, ఎన్ని చర్యలు చేపడుతున్నా వారి సంకల్పం సడలడం లేదు. తమ సమస్యలను పరిష్కరించాలని 12 రోజులుగా సమ్మె చేపడుతూనే ఉన్నారు. వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. భిక్షాటన ఎత్తుతున్నారు. ఒంటికాలిపై నిలబడి నిరసన తెలుపుతున్నారు. వంటావార్పు నిర్వహించారు. మెడకు ఉరితాళ్లలో నిరసన తెలిపారు. రోడ్డెక్కి రాస్తారోకో చేపట్టారు. అయినా ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టడం లేదు. అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం శీత కన్ను ప్రదర్శిస్తోంది. గత 12 రోజులుగా అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదు. చర్చల పేరుతో కాలయాపన చేస్తోంది. అంగన్వాడీ కేంద్రాలను తాళాలను పగలగొట్టి సచివాలయ సిబ్బందికి అప్పగించడం దారుణం. అంగన్‌వాడీలకు, సచివాలయ ఉద్యోగులకు మధ్య చిచ్చు పెట్టె ప్రయత్నం చేస్తోంది. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 వరకు అంగన్వాడీ కేంద్రాల్లోఉంటూ గర్భిణీలకు, గర్భతులకు, పిల్లలకు సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ కార్మికులపై ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది. నాడు-నేడు పనులు కూడా అంగన్వాడీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతుంది. దీని వలన అంగన్వాడీ లక్ష్యం నెరవేరే అవకాశం ఉండదు. గర్భిణీలకు, గర్భతులకు, పిల్లలకు సరైన సేవలు అందవనే వాదన వినిపిస్తుంది. అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని, తక్షణమే చర్చలు జరిపి అంగన్వాడీ వ్యవస్థను కాపాడాలని, ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ప్రభుత్వానికే నష్టమని అంగన్వాడీలు హెచ్చరిస్తున్నారు.

రేషన్ బండికి జిపిఎస్ : ఇంటి వద్దకే రేషన్ సరకులు అందించటానికి ఎండీయూ వాహనాలు తీసుకొచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటోంది. క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. గతంలో ప్రతి నెలా ఒకటో తేదీన చౌక దుకాణాల్లో సరకుల పంపిణీ ప్రారంభమయ్యేది. నెల మొత్తం కొనసాగేది. కూలి పనులు చేసుకునే వారు, ఏదైనా అవసరంపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు నెలలో ఏదో ఒకరోజు సరకులు తీసుకెళ్లే వారు. ఎండీయూ వాహనం వచ్చిన రోజు ఇంటి వద్ద లేకుంటే ఇక ఆ నెలలో సరకులు ఇవ్వడం లేదు. దీనిపై కార్డుదారులు పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రేషన్ వాహనాలకు జీపీఎస్ పరికరాలు అమర్చడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. రేషన్ వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను ఆమ సంధానించి ఏమేరకు తిరుగుతున్నాయి. కార్డుదారులకు రేషన్ పంపిణీ సక్రమంగా జరుగుతోందో పర్యవేక్షించాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఒక్కో వాహనానికి రూ.10 వేలు ఖర్చు చేసి జిపిఎస్ పరికరాలను అమర్చాలని అధికారులు నిర్ణయించారు.

ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు : అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలు కర్నూలు నగరంలో నిర్వహించారు. మూడు రోజుల పాటు ఈ సమావేశాలు సాగాయి. తొలి రోజు ఉదయం పతాకావిష్కరణతో కార్యక్రమం ప్రారంభమైంది. అఖిల భారత అధ్యక్షులు అశోక్ థావలే అధ్యక్షోపన్యాసం చేశారు. మధ్యాహ్నం కర్నూలు నగరంలో సుందరయ్య కూడలి నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ రైతు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో బహిరంగ సభ నిర్వహించారు. తరువాత రెండు రోజుల పాటు కౌన్సిల్ సమావేశాలు కొనసాగాయి. మొత్తంగా 11 తీర్మానాలకు ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశం ఆమోదం తెలిపింది.

అవీ..ఇవీ..అన్నీ..

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతంలో రూ.26,000 కనీస వేతనం చెల్లించాలని కలెక్టరేట్ ఎదుట ఎపి గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. వైద్య, ఆరోగ్య శాఖలో పని చేసే ఆశావర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ధర్నా చేపట్టారు. క్లాప్ డ్రైవర్లకు పెండింగ్ జీతాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో కర్నూలు నగర పాలక సంస్థ ముందు క్లాప్ డ్రైవర్లు మంగళవారం నిరసన చేపట్టారు. కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి నుండి ప్రారంభించారు. కలెక్టరేట్ కార్యాలయంలో నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు పాల్గొన్నారు. అంతర్జాతీయ అరబిక్ దినోత్సవాన్ని సోమ వారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.



క్రిస్మస్ సందడి ప్రారంభం

- షాపింగ్ మాల్స్ కిట కిటగీ- విద్యుత్ దీపాల కాంతులలో చర్చిలు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

కర్నూలు నగరంలో క్రిస్మస్ సందడి మొదలైంది. షాపింగ్ మాల్స్ కిటకిట లాడుతున్నాయి. ఇప్పటికే నగరంలోని పలు ప్రధాన చర్చిలు విద్యుత్ దీపాల కాంతులతో మిల మిలా మెరిసి పోతున్నాయి. బంధువుల రాక పోకలతో నగరం రద్దీగా మారింది. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ పండుగను ఘనంగా చేసుకోవడానికి క్రైస్తవ సమాజం వేడుకలకు సిద్ధమైంది. ఇప్పటికే పలు చర్చిలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. పలు వస్త్ర కంపెనీలు ఆఫర్స్ ప్రకటించడంతో కొనుగోలు దారులతో షాపింగ్ మాల్స్ కిటకిట లాడుతున్నాయి. ప్రార్థనా మందిరాలు, గృహాల పైన ఏర్పాటు చేసే స్టార్స్ వివిధ రంగులలో లభిస్తున్నాయి. ఈ మేరకు నగరంలోని ప్రధాన రహ దారుల్లో రోడ్ల పక్కన అలంకరణ సామాగ్రి దుకాణాలు వెలిశాయి. డెకరేషన్‌కు సంబంధించిన అన్ని రకాల అలంకరణ సామగ్రితో పాటు అద్భుతంగా అలంకరించ బడిన క్రిస్మస్ ట్రీ చూపరులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-మద్దికేర

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పత్తికొండ టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ కెయి శ్యాంబాబు అన్నారు. శనివారం ఎడవల్లి ఎస్‌సి కాలనీలో స్థానిక నాయకుల సహకారంతో చర్చి ఫాదర్ కోసం మూడు లక్షలతో నిర్మించిన గెస్ట్‌హౌస్‌ను కేయి శ్యాం బాబు రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అరాచకాల్లో ముందుందని, అభివద్ధిలో మాత్రం వెనుకబడి ఉందన్నారు. ఎడవలి గ్రామంలో అభివృద్ధి చేసినందుకే దాదాపు 30 ఏళ్లపాటు టిడిపి వర్గీయులు సర్పంచులుగా కొనసాగు తున్నారన్నారు. గ్రామంలో ఇల్లు నిర్మాణం సిసి రోడ్లు వంటి మౌలిక వసతులు కల్పించిన ఘనత టిడిపికే దక్కిందన్నారు. తమ పార్టీ కార్యకర్తలను ఎవరైనా బెదిరిస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు టిడిపి స్థానిక నాయకులు టిడిపి ఎస్‌సి కాలనీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గెస్ట్‌హౌజ్‌ను ప్రారంభిస్తున్న శ్యాంబాబు

యువగళం దెబ్బకు సిఐడిని ఆశ్రయించిన సిఎం జగన్

టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు బి టి నాయుడు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యువగళం పేరుతో రాష్ట్రంలో నిర్వహించిన పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించిన యువగళం-నవశకం భహిరంగ సభకు రాష్ట్ర నలుచెరుగుల నుండి ప్రజానీకం తరలివచ్చి విజయవంతం చేసి సరికొత్త రికార్డు సష్టించారని టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు బి టి నాయుడు అన్నారు. శనివారం బిటి నాయుడు విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి తిరిగి అధికారంలోకి రావడానికి తొక్కని అడ్డదారులన్నింటినీ తొక్కారని అన్నారు. చివరకు ఎన్నికల కమిషన్ వారిని కూడా తప్పుదారి పట్టించారని అన్నారు వైసిపి చేత ఇబ్బడి ముబ్బడిగా దొంగఓట్లను చేర్పించడం, తెలుగుదేశంపార్టి మిత్రపక్షపార్టీలకు అనుకూలంగా ఉన్న వారి ఓట్లను జాబితానుండి తొలగించేందుకు సర్వశక్తులు ఒడ్డారని అన్నారు. టిడిపి, జనసేన పార్టీలకు ప్రజల నుండి వస్తున్న ఆధరణ చూసి జీర్ణించుకోలేక, ఎలాగైనా చంద్రబాబునాయుడుని, లోకేష్‌ను ప్రజలలోకి వెళ్లకుండా చేయలన్న దురుద్దేశంతో లేనిపోని కేసులు అంటకగడుతూ, కోర్టుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న జగన్ ఇప్పటికే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసి, అబాసుపాలయ్యారని అన్నారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి అఖండ మెజార్టీతో కట్టబెట్టి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి స్థానంపై కూర్చోబెట్టడం ఖాయమని, ఇక జగన్ జైలుకో, ప్యాలెస్‌కో పరిమితం కావడం తథ్యమని జోష్యం చెప్పారు. ఇప్పటికే ఓటమి భయం పట్టుకున్న సిఎం జగన్‌కు యువగళం వైరస్ సోకిందని, ఈ వైరస్ నుండి బయట పడేందుకు సిఐడిని ఆశ్రయించారని,నారా లోకేష్‌ను ఎలాగైనా ఇబ్బందులకు గురిచేసి వారిని బయట తిరుగకుండా ప్రజలకు దూరం చేసేందుకు సిఐడిని అడ్డం పెట్టుకొని అరెస్టు చేయించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. వారి కుట్రలు ఏమాత్రం సాగబోవని అన్నారు. సిఐడి. అధికారులు, ఎసిబి కోర్టును సి ఎం జగన్ ఆశ్రయించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

లెప్రసి నోడల్ అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కుష్టు వ్యాది గ్రస్తులను గుర్తించడానికి డివిజన్ నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శనివారం కర్నూలు జిజిహెచ్‌లోని ఒపి నంబర్ 36లో లెప్రసి కేస్ డిటెక్షన్ కాంపెయిన్ గురించి జిల్లా కుష్టు ఎయిడ్స్ టిబి నివారణ అధికారి డాక్టర్ భాస్కర్ వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ జిల్లా లో డిసెంబర్27 నుండి 2023 జనవరి 12 వరకు ఆశా, పురుష వాలంటీర్ టీమ్ ఇంటింటికీ తిరిగి కుటుంబ సభ్యులను పరీక్షించి కొత్త కేసులు గుర్తిస్తారని అన్నారు. జిల్లా న్యూక్లియస్ అధికారి డాక్టర్ మల్లికార్జున రెడ్డి కుష్ఠ వ్యాధి లక్షణాలు, రకాలు, చికిత్స, వివక్ష మొదలుగునవి వివరించారు. వార్డు డాక్టర్ శ్రీ దేవి కుష్ట వార్డ్ లో సౌకర్యలు,అల్సర్ చికిత్స గురించి తెలిపారు. కర్నూల్ డివిజన్ నోడల్ ఆఫీసర్లు, హెచ్ఇఒ శివ శంకర రావు, డిపిఎంఒ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్: సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ప్రజారోగ్య వేదిక, ఎపిమెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో ఈనెల 24న ఆదివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఇందిరా గాంధీ నగర్‌లోని సుందరయ్య భవన్‌లో జిబిఆర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సుందరయ్య స్ఫూర్తి కేంద్రం చైర్మన్ కె.ప్రభాకర్ రెడ్డి, కన్వీనర్ జెఎన్ .శేషయ్యలు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. బిపి ,షుగర్ ,పక్షవాతం, ఫిట్స్ (మూర్ఛ) జబ్బులకు మాత్రమే వైద్యం అందిస్తామన్నారు. డాక్టర్ గోపాల్. శివన్నారాయణ, డాక్టర్ ఎం. నాగభూషణరావు, డాక్టర్ వినోద్, డాక్టర్ కె.సంధ్య, డాక్టర్ జయకృష్ణ, డాక్టర్ పర్వీన్‌ల వైద్య బృందం వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఒకటి రెండు రోజులు ముందుగానే బిపి,షుగర్ పరీక్షలు చేయించుకుని వాటి రిపోర్టులు తీసుకొని రావాలన్నారు. ఆ రిపోర్టుల ఆధారంగా రూ.200 రెండు నెలలకు సరిపడా మందులు ఇస్తారని తెలిపారు. కర్నూలు నగరంలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన నెంబర్లు: 9490098748, 9703923473, 9030257513.

సమ్మెలో ఉన్న ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతున్న ఓంకార్

ఎస్ఎస్ఎ ఉద్యోగుల నాలుగో రోజు నిరవధిక సమ్మె

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

ఎస్ఎస్ఎ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని 62 సంవత్సరాల సర్వీసు కొనసాగించాలని సుప్రీంకోర్టు చెప్పిన సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లతో నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఎంబిఎస్ జీవోలను అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వారందరిని రెగ్యులరైజ్ చేయాలని మెడికల్ లీవులు కొనసాగించాలని పై డిమాండ్ల సాధనకు ధర్నా చౌక్ లో జరుగుతున్న నిరవధిక సమ్మెకు శనివారం సిఐటియు సంపూర్ణ మద్దతు తెలిపింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తిమ్మన్న మాట్లాడుతూ మేటర్నిటీ లీవ్‌లు, హెచ్ఆర్ఎ, డిఎ, పిఎఫ్ ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల వలె అన్ని సౌకర్యాలు ఉండాలని, సౌకర్యాలు కల్పించే వరకు నరవధిక సమ్మెకు యుటిఎఫ్ మద్దతు ఉంటుందని తిమ్మన్న, దుర్గ ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐలు జిల్లా నాయకులు మురళి మోహన్, ఓంకార్, రవి కు మార్, శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పి.నిర్మల, ఎస్ఎస్ఎ ఉద్యో గులకు సంఘీభావం తెలిపారు. నిరవధిక సమ్మెలో ఎస్ఎస్ఎ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవా ధ్యక్షులు జయ నాగేశ్వరరావు, సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాజు, రంగన్న, నాగరత్నమ్మ, పరిజ్ఞానం, నీలీమ, భాస్కర్, మధుమోహన్, రఫీక్, కృష్ణమూర్తి మాట్లాడారు.

పివి నరసింహారావుకు నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గొప్ప రాజనీతికోవిధుడు పివి

డిసిసి అధ్యక్షుడు బాబురావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గొప్ప రాజనీతికోవిధుడు పివి నరసింహారావు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె. బాబురావు అభిప్రాయపడ్డారు. శనివారం మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావు వర్ధంతి కర్నూలు డిసిసి కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి డిసిసి అధ్యక్షుడు బాబురావు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడారు. పివి నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు ఇ లాజరస్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్.ప్రమీల, సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలు ఎ. వెంకట సుజాత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉండవల్లి వెంకటన్న లు పాల్గొన్నారు.

పుల్లయ్య కళాశాల అధ్యాపకులకు డాక్టరేట్లు

పజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జి. పుల్లయ్య , రవీంద్ర ఇంజనీరింగ్ కళాశాలల అధ్యా పకులకు డాక్టరేట్లు లభించాయి. స్థానిక స్వయం ప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాలలైన జి.పులయ్య ఇంజనీరింగ్ కళాశాల, రవీంద్ర మహిళా ఇంజ నీరింగ్ కళాశాలలో అధ్యాపక బృం దానికి డాక్టరేట్లు ప్రదానం చేశారు. జి. పుల్లయ్య కళాశాల హ్యూ మనిటీస్ విభాగాధిపతి బి.సునీత, నానో మెటీరియల్స్ పై పరి శోధనలు జరిపినందుకు రాయ లసీమ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ ప్రకటించింది. ఎలక్ట్రానిక్స్ విభాగంలో బి.రవిచంద్ర, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై పరిశోధనకు ఎల్‌పి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. అదే విభాగంలో టి.సుమన్ సిగ్నల్ ప్రాసెసింగ్‌పై జరిపిన పరిశోధన లకు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాధిపతి పి.సుమన్‌ప్రకాష్, కంప్యూటర్ సైన్స్ విభాగంలో చేసిన పరిశోధనలకు , రవీంద్ర మహిళా ఇంజ నీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ విభా గంలో ఎం. జయలక్ష్మి, ఇమేజ్ ప్రాసెసింగ్ లో పరిశో ధనలకు అనంతపురం జెఎన్‌టియు డాక్టరేట్ ప్రదానం చేసింది. ఇంతమందికి డాక్టరేట్ పట్టాలు రావడం తమకెంతో సంతోషాన్ని ఇచ్చిందని కళాశాల చైర్మన్ జివిఎం. మోహన్ కుమార్ అభినందించారు. పిహెచ్‌డి చేస్తున్న సహాయ ఆచార్యులు తమ కళాశాలలో ఇంకా 25 మంది ఉన్నారని, వారి పరిశోధనలకు తాము ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

యోగాతో 'ఆడుదాం ఆంధ్ర' ప్రారంభం

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆడుదాం ఆంధ్ర' టోర్నమెంట్‌ను వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డిలు శనివారం రిబ్బన్ కట్ చేసి యోగాతో ప్రారంభించారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఒ మణిమంజరి, ఇఒఆర్‌డి ప్రభావతి, ఎపిఎం జయశ్రీ, ఎంఇఒ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో మొదటి రోజు యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. యోగా సాధన వల్ల ఆరోగ్యం పదిలంగా, మనస్సు నిర్మలంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, నాయకులు జనార్ధన్ రెడ్డి, శివకుమార్, జిమ్మి, జీనియస్ గ్లోబల్ స్కూల్ రాఘవేంద్ర, విఆర్ఒ భీమన్న గౌడ్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి చేసి చూపిస్తాం

- జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప

ప్రజాశక్తి - ఆదోని

సమావేశంలో మాట్లాడుతున్న మల్లప్ప

జనసేన, టిడిపి పొత్తును ఆశీర్వదిస్తే సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసి చూపిస్తామని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.మల్లప్ప తెలిపారు. శనివారం ఆదోనిలోని జనసేన పార్టీ కార్యాలయంలో పులి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లప్ప మాట్లాడారు. నియోజకవర్గంలో వివిధ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు వాట్సాప్ నెంబర్ 7799666581కి సమస్యను ఫొటో తీసి పంపాలని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జనసేన పార్టీకి మద్దతు తెలిపి, కలిసి నడవాలి అనుకునే వారు పూర్తి వివరాలు పంపాలని చెప్పారు. అభిప్రాయాలతో పాటు సలహాలు, సూచనలు తీసుకొని ఆదోని నియోజకవర్గ అభివృద్ధికి కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. జనసేన మండల అధ్యక్షులు ఎం.తాహేర్ వలీ, పట్టణ అధ్యక్షులు రేణు వర్మ, నాయకులు రాజశేఖర్, చంద్రశేఖర్, జయరామ్, నెల్లిబండ రాజశేఖర్, అయ్యప్ప, దాసప్ప, రాకేష్, వెంకటరాముడు, శాంత, ప్రకాష్, అజయ్, శ్యామ్, గోపాల్, ఈరన్న, బంగారయ్య, మల్లికార్జున, నాగప్ప, వీరేష్, నరసన్న, గోవిందు, రాము, మౌలా, ఖాదర్, తరుణ్ పాల్గొన్నారు.

అంతర్‌రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న జగన్మోహన్ రెడ్డి

శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ అంతర్ రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌ను వైసిపి నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. శనివారం స్థానిక వీవర్స్ కాలనీ గ్రౌండ్‌లో మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్ నిర్వహణలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌ను జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ప్రతేడాది నజీర్ అహ్మద్ నిర్వహణలో పోటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ బుట్టా రంగయ్య, జిల్లా వక్ఫ్ బోర్డ్ ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, టౌన్ బ్యాంకు ఛైర్మన్ కొమ్ము రాజు, మండల అధ్యక్షులు జి.కేశన్న, ఉపాధ్యక్షులు పౌలయ్య, కోఆపరేటివ్ స్టోర్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, వార్డు కౌన్సిలర్లు శివప్రసాద్, కామర్తి నగేశప్ప, వాహిద్, అమాన్, వైసిపి వార్డు ఇన్‌ఛార్జీలు రుద్రాక్షల బజారి, వడ్డే వీరేష్, శివ సూర్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

- బహుమతుల పంపిణీలో వైసిపి నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

బహుమతులు అందజేస్తున్న నాయకులు

క్రీడల వల్ల క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగవుతాయని వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. శనివారం క్రిస్మస్ పండగ సందర్భంగా స్థానిక హెలిప్యాడ్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి నాయకులు పెట్రోలు బంక్ శీను, బొంబాయి శివ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. ఈ పోటీల్లో స్థానిక పవర్ హిట్టర్స్ జట్టు విన్నర్‌గా, బుల్స్ జట్టు రన్నర్‌గా నిలిచాయి. విన్నర్ జట్టుకు రూ.20,116, రన్నర్ జట్టుకు రూ.10,116 నగదుతో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గెలుపోటములు సహజమని, ఓటమి చవి చూసిన వారు గెలుపునకు నాందిగా భావించి స్నేహపూర్వకంగా స్వీకరించాలని కోరారు. ఎస్ఐ వేణుగోపాల్ రాజ్, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, సచివాలయ మండల కో కన్వీనర్ వికెసి.రాఘవేంద్ర ఆచారి, నాయకులు జనార్ధన్ రెడ్డి, సెంట్రింగ్ రాము పాల్గొన్నారు.

మొదలుకావు.. వలసలు ఆగవు..

- తెరచుకోని సీజనల్ హాస్టళ్లు - మండుతున్న వలస విద్యార్థుల కడుపులు - పాఠశాలల్లో పడిపోతున్న హాజరు శాతం

ప్రజాశక్తి - హొళగుంద

పాఠశాలలో ఉన్న కొద్దిమంది విద్యార్థులు

కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత పల్లెల్లో కరువు రక్కసికి విద్యార్థుల జీవితాలు బలైపోతున్నాయి. విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగకుండా అధికారులు చూడాల్సి ఉంది. వలస విద్యార్థులను ఆదుకోవాల్సిన సీజనల్ హాస్టళ్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల రెండు నెలలైనా జిల్లాలో ప్రారంభానికి నోచుకోలేదు. విద్యార్థుల అక్షరాస్యతలో వెనుకబడిన ఆదోని డివిజన్‌పై శ్రద్ధ చూపాల్సిన అధికారులు ఆ దశగా చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్నారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు, కరువు కారణంగా హొళగుంద మండల రైతులు, వ్యవసాయ కూలీలు వలస బాట పట్టారు. తల్లిదండ్రులు సుదూర ప్రాంతాలకు వలస వెళ్లడంతో పిల్లల చదువులకు ఆటంకంగా మారింది. డిసెంబర్‌లో వరి కోత పూర్తి కావడంతో వలసలు మరింత పెరిగాయి.

పడిపోతున్న హాజరు శాతం

మండలంలోని 38 పాఠశాలల్లో దాదాపు 12 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో కరువు నెలకొంది. ఈ కరువు ప్రభావం విద్యార్థుల చదువుపై పడింది. కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో 59 మంది విద్యార్థులు చదువుకుంటుండగా 30 మందిలోపే హాజరవుతున్నారు. హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1,846 మంది విద్యార్థులు ఉండగా 1,250 మంది మాత్రమే హాజరవుతున్నారు. గజ్జహళ్లి, వందవాగిలి గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇలా కొన్ని పాఠశాలల్లో 50 శాతం, మరి కొన్ని పాఠశాలల్లో 30 శాతంలోపు హాజరవుతున్నారు. ప్రభుత్వం ఆదుకోకపోతే హాజరు శాతం మరింత పడిపోయే అవకాశం ఉంది.

తెరచుకోని సీజనల్ హాస్టళ్లు

తల్లిదండ్రులు వలస బాట పడుతుండగా ఇంటి దగ్గర పిల్లలకు భోజన వసతి ఇబ్బందిగా మారుతుందని పిల్లలను వెంట తీసుకెళ్తున్నారు. సీజనల్ హాస్టల్ అందు బాటులో ఉంటే పిల్లలు అందులో ఉండి చదువుకునే అవకాశాలు ఏర్పడేవి. ప్రతేడాది నవంబర్‌లోనే జిల్లా వ్యాప్తంగా సీజనల్ హాస్టళ్లను తెరిచేవారు. సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం నిధులు కేటాయించి నా, స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నుంచి ఆదేశాల అందినా జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. గతేడాది నవంబర్‌లో జిల్లావ్యాప్తంగా 76 సీజనల్ హాస్టళ్లు ఏర్పాటు చేయగా, ఈ ఏడాది ఇప్పటివరకు ఒక్క సీజనల్ హాస్టల్ కూడా ఏర్పాటు కాలేదంటే అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమవుతుంది.

పిల్లలను చదువు మాన్పించి వెంట తీసుకొచ్చాం - నారాయణప్ప, గజ్జహళ్లి

ఈఏడాది వర్షాలు కురవక పంటలన్నీ ఎండిపోవడంతో వలస వచ్చాం. పిల్లలను చదువు మాన్పించి మా వెంట తీసుకొచ్చాం. అక్కడ ప్రతేడాది సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేసేవారు. ఈ ఏడాది సీజనల్ హాస్టల్ తెరచుకోలేదని తెలిసి ఎక్కడ వదలాలో తెలియక మా వెంట తీసుకొచ్చాం. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో సిమెంట్ పనులు చేయడానికి వలస వచ్చాం. అక్కడ ఉంటే రోజు తిండి కూడా దొరకదు. చేసిన అప్పులు తీరవు. ఇక్కడ మగవారికి రూ.600, ఆడవారికి రూ.400 కూలి ఇస్తున్నారు. ఇక్కడ తాగడానికి నీరు కూడా ఇబ్బందిగా ఉంది. సీజనల్ హాస్టల్ తెరచుకుంటే మా పిల్లలు అక్కడికి తీసుకొచ్చి వదులుతాం.

సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున

మండలంలో సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి. హాస్టల్స్ ఇంతవరకు తెరచుకోకపోవడం వల్ల విద్యార్థుల విద్య కుంటుపడుతుంది. హాజరు శాతం రోజురోజుకు పడిపోతోంది. జిల్లా అధికారులు స్పందించి వలస విద్యార్థులకు సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేసి ఆదుకోవాలి.

హామీలు నెరవేర్చాలి

- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

- అంగన్వాడీల సమ్మెకు రైతు సంఘం మద్దతు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో మాట్లాడుతున్న వెంకటేశులు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 12 రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు రైతుసంఘం నాయకులు మద్దతు తెలిపారు. శనివారం ఆదోనిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ, ప్రాజెక్టు యూనియన్ నాయకులు వరలక్ష్మి, జానకి అధ్యక్షతన సమ్మెను ప్రారంభించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు, పాండవగల్లు సర్పంచి ఉమాదేవి, రైతుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు శేఖర్, అయ్యప్ప, సిఐటియు నాయకులు తిప్పన్న, గోపాల్, రామాంజనేయులు, వీరారెడ్డి, ఎఐటియుసి పట్టణ నాయకులు టి.వీరేష్ మాట్లాడారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చి, న్యాయం చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు అండగా ఉంటామని తెలిపారు. అంగన్వాడీలు పద్మ, రేణుక, సరోజ, సోమక్క, గీత, వీరమ్మ, మీనా కుమారి, రిజ్వాన, శారద, ఈరమ్మ, జానకి, శారద పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులో** అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె కొనసాగించారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి గోవర్ధనమ్మ నాయకత్వం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పి.గోవిందు, బి.రాముడు, ఎఐటియుసి వీరేష్, ఐఎఫ్‌టియు రాజు మాట్లాడారు. అంగన్వాడీ నాయకులు శైలజ, తులసి, నాగలక్ష్మి, పద్మలత, మేరీ, నిర్మల, గ్రేసమ్మ, సునీత, బండ లత, గౌసియా, సుమిత్ర, అత్తర్ భాను, పార్వతి, జయమ్మ, రాగమ్మ, శంషాద్, భాను పాల్గొన్నారు. **మంత్రాలయంలో** తుంగభద్ర నదిలో జల దీక్ష చేపట్టారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు, సిఐటియు మండల కార్యదర్శి జయరాజు ఆధ్వర్యంలో 12వ రోజు దీక్ష చేపట్టారు. స్థానిక ప్రాజెక్టు కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం, రాఘవేంద్ర స్వామి మఠం ప్రాంగణం మీదుగా తుంగభద్ర నది వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు నాయకులు వీరేష్, అనిల్, డప్పు కళాకారుల సంఘం నాయకులు అంజి, వ్యకాస మండల కార్యదర్శి ప్రాణేష్, అంగన్వాడీ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్టు సహాయ కార్యదర్శి లావణ్య, భీమేశ్వరి, ప్రమీల, ఫాతిమా, సుజాత, ద్రాక్షాయిని, కళ్యాణి, హనుమంతమ్మ, శ్వేత, రంగమ్మ పాల్గొన్నారు. **ఆలూరు** ప్రాజెక్టు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తెర్నేకల్ వెంకప్ప మాట్లాడారు. వైసిపి నాయకులకు పుట్టినరోజు వేడుకల్లో హంగామా చేయడం తెలుసు కానీ, పక్కనే 12 రోజులుగా అంగన్వాడీలు రోడ్డుపై కూర్చొని నిరసన తెలుపుతుంటే కనీసం వారి సమస్య వినే ఓపిక మంత్రికి, వైసిపి నాయకులకు లేదా అని మండిపడ్డారు. సిఐటియు నాయకులు కెపి.నారాయణస్వామి, షాకీర్, కృష్ణ, జనసేన నాయకులు నందు, ఉదయ్, బడేసాబ్ పాల్గొన్నారు. **ఆస్పరిలో** అంగన్వాడీలు మోకాళ్లపై కూర్చొని నిరసన చేపట్టారు. టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు టిడిపి మండల కార్యదర్శి శేషాద్రి నాయుడు, మండల మాజీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, సొసైటీ మాజీ ఛైర్మన్ నానేపాటి చౌదరి, సర్పంచి అంజినయ్య, రాజ్‌కుమార్ అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. వ్యకాస నాయకులు బాలకృష్ణ, సిపిఐ నాయకు లు నాగేంద్రయ్య, పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, అంజిన య్య, ఉరుకుందప్ప, టిడిపి నాయకులు రవి, గిరి పాల్గొన్నారు. **కౌతాళం** మండలం ఉరుకుంద గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న జగనన్న ఫుడ్ (కిట్) తీసుకొచ్చిన వాహనాన్ని అంగన్వాడీలు అడ్డుకున్నా రు. రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంగన్వాడీలు వాహనాన్ని అడ్డుకోవడంతో చివరికి సచివాలయంలో సరుకులను దింపాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంగన్వాడీ యూనియన్ మంత్రాలయం ఉపాధ్యక్షులు విజయలక్ష్మి, కాసీంబీ, దీప్తి, చాముండి పాల్గొన్నారు.

ఆలూరులో మాట్లాడుతున్న నాయకులు

మంత్రాలయంలో జలదీక్ష చేపడుతున్న నాయకులు

ఆస్పరిలో మాట్లాడుతున్న నాయకులు

కౌతాళం : జగనన్న ఫుడ్ వాహనాన్ని అడ్డుకున్న అంగన్వాడీలు

ఆలయంలో ఉన్న డిఐజి వెంకటేశ్వర్లు

వైకుంఠ ద్వారం ద్వారా శ్రీనివాసుని దర్శించుకున్న పీఠాధిపతులు

- ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు వైకుంఠ ద్వారం ద్వారా ప్రవేశించి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీనివాసుని దర్శించుకున్నారు. శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానిక పాత ఊరులో వెలసిన వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల ఆదేశాల మేరకు శ్రీమఠం ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ వివిధ పుష్పాలతో, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా పుష్పాలతో వైకుంఠ ద్వారాన్ని ఏర్పాటు చేశారు. పీఠాధిపతులు వైకుంఠ ద్వారానికి మంగళ హారతులు ఇచ్చి ప్రారంభించి, ఆ ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. కనులవిందుగా కనిపించిన వైకుంఠ ద్వారం ద్వారా గ్రామస్తులు, భక్తులు శ్రీనివాసుని దర్శించుకున్నారు.

రాఘవేంద్రుని దర్శించుకున్న డిఐజి వెంకటేశ్వర్లు

మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్ర స్వామిని బెటాలియన్ డిఐజి సిహెచ్.వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు శ్రీమఠం ఆధ్యాత్మిక అభివృద్ధి కార్యాలయ సిబ్బంది బిందు మాధవాచార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ఆయనకు శేష వస్త్రం అందజేశారు. ఎస్ఐ వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో సిబ్బందితో తగిన భద్రత ఏర్పాటు చేశారు.

ఆదోనిలో మెడికల్ షాపులు బంద్

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో మెడికల్ షాపులు మూతపడ్డాయి. రెండురోజుల క్రితం జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు కొన్ని దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. మందుల నాణ్యతలో లోపాలు ఉన్నాయని కొందరికి జరిమానా విధించినట్లు తెలిసింది. తమ గుట్టు ఎక్కడ బయటపడుతుందోనని ముందస్తుగానే మెడికల్ షాపులన్నీ శనివారం కూడా బంద్ చేశారు. ఇన్నాళ్లపాటు ఎలాంటి మందులు విక్రయించారోనని వినియోగదారులు వాపోతున్నారు. అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తే నాణ్యమైన మందులు అమ్మి ఉండేవారని చెబుతున్నారు. మూకుమ్మడిగా మెడికల్ దుకాణాలు మూసివేయడంతో మందుల కోసం వచ్చిన వారు వెనుదిరగాల్సి వచ్చింది. మందులు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు. తనిఖీలు నిర్వహించిన అధికారులు లోపాలను, జరిమాన వివరాలను బహిర్గతం చేయకుండా గోప్యంగా ఉంచారు.

రాయలసీమ జోన్-4 విజేతలుగా

గిరిజన గురుకుల విద్యార్థినులు

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు ప్రభుత్వ గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు రాయలసీమ జోన్-4 విజేతలుగా నిలిచారని పాఠశాల ప్రిన్సిపల్ షాహినూర్, వ్యాయమ ఉపాధ్యాయులు ప్రతాప్ తెలిపారు. శనివారం వారు మాట్లాడారు. రాయలసీమ జోన్-4 స్థాయి పోటీలు ఇటీవల తిరుపతి జిల్లా రేణిగుంట గురుకుల పాఠశాలలో నిర్వహించారని తెలిపారు. కడప, అనంతపురం, చిత్తూరు, కర్నూలు గిరిజన గురుకుల పాఠశాలలు పోటీల్లో పాల్గొనగా కర్నూలు జిల్లా నుంచి 18కిపైగా జట్లు పాల్గొన్నట్లు చెప్పారు. ఈనెల 20న వాలీబాల్, ఖోఖో క్రీడల్లో ఫైనల్లో ఆలూరు విద్యార్థినులు విజేతగా నిలిచారని తెలిపారు. గెలుపొందిన జట్లకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేసినట్లు చెప్పారు. ఆలూరు వాలీబాల్, ఖోఖో క్రీడాకారులకు రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 28న విజయనగరం జిల్లా కోనవలసలో జరగనున్నట్లు తెలిపారు.

షీల్డ్, మెమొంటో అందజేస్తున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

గ్రామ సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి

- నూతన సచివాలయం, ఆర్‌బికె, హెల్త్ సెంటర్లు ప్రారంభం

- రూ.3.40 కోట్ల బిటి రోడ్డుకు భూమి పూజ

ప్రజాశక్తి - గోనెగండ్ల

గ్రామ సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని అలువాల గ్రామంలో నూతనంగా నిర్మించిన భవనాలను ఆయన స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. సుమారు రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.20 లక్షలతో నిర్మించిన హెల్త్ సెంటర్‌ను, రూ.22 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించి వారికి అవసరమైన సేవలను అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గ్రామ సచివాలయ భవనాలను నిర్మించినట్లు తెలిపారు. పేదలకు వైద్య సేవలు అందించేందుకు విలేజ్ హెల్త్ క్లినిక్‌ను నిర్మించామని చెప్పారు. త్వరలో ప్రతి గ్రామంలోని హెల్త్ సెంటర్‌కు ఒక ఎంబిబిఎస్ డాక్టర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

అలువాల, సి.బెళగల్ బిటి రోడ్డు పనులకు భూమి పూజ

గోనెగండ్లతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, సి.బెళగల్ మధ్య దూరాన్ని తగ్గించి ప్రజలు రాకపోకలు సాగించేందుకు వీలుగా సుమారు 4 కిలోమీటర్ల మేర రూ.3.40 కోట్లతో చేపట్టనున్న బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి భూమి పూజ చేసి, శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నూతన రోడ్డు పనులను నాణ్యతతో, వీలైనంత త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వైసిపి సీనియర్ నాయకులు ఆర్.ప్రమోద్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి వెంకటరామిరెడ్డి, అలువాల సర్పంచి బాష, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ మన్సూర్, సింగిల్‌విండో ప్రెసిడెంట్ తిరుమలరెడ్డి, వైసిపి యూత్ లీడర్ టి.బందే నవాజ్, ఎర్రబాడు కాశిరెడ్డి, జడ్‌పిటిసి లలితమ్మ, గిడ్డయ్య, మండల కన్వీనర్ దొరబాబు నాయుడు, క్లాస్-1 కాంట్రాక్టర్ అమరేశ్వరప్ప, తహశీల్దార్ వేణుగోపాల్, ఇఒఆర్‌డి నగేష్, పంచాయతీ కార్యదర్శి బి.వెంకటేష్ పాల్గొన్నారు.

శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

వైసిపి పాలనలో మైనారిటీలకు రక్షణ కరువు

- టిడిపితోనే ముస్లింల అభివృద్ధి - ఎపి శాసన మండలి మాజీ ఛైర్మన్ షరీఫ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మాట్లాడుతున్న ఎపి శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్

వైసిపి పాలనలో మైనారిటీలకు రక్షణ లేదని, టిడిపితోనే ముస్లింల అభివృద్ధి సాధ్యమని ఎపి శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్ తెలిపారు. శనివారం పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాలులో టిడిపి ముస్లిం, మైనారిటీ సెల్ ఎమ్మిగనూరు తాలూకా ఆధ్వర్యంలో మైనారిటీల ఆత్మీయ సదస్సు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1983 కంటే ముందు హైదరాబాద్‌లో మత ఘర్షణలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందేవారని, ఎన్‌టిఆర్ వచ్చాక ముస్లింలకు రక్షణ కల్పించారని తెలిపారు. అలాగే మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడ్డారని చెప్పారు. ఆయన ఆశయాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చాక మైనారిటీలపై దాడులు పెరిగాయని, నంద్యాలలో వైసిపి వేధింపులు భరించలేక ముస్లిం కుటుంబం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుందని చెప్పారు. గోనెగండ్ల మండలం ఎర్రబాడులో హాజీరాబీని అత్యాచారం చేసి హత్య చేశారని, నిందితులను ఇప్పటి వరకు పట్టుకోలేదని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నిందితులను గుర్తించి శిక్ష పడేటట్లు చూస్తామన్నారు. డిప్యూటీ సిఎం అంజాద్ బాష ఉత్సవ విగ్రహంలా ఉన్నారని, మైనారిటీలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ప్రజలపై దౌర్జన్యాలు చేస్తూ ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 40 స్థానాల్లో గెలుపోటములను ప్రభావితం చేసే శక్తి, సామర్థ్యాలు ముస్లింలకు ఉన్నాయని చెప్పారు. వైసిపిని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని చెప్పారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి, టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడారు. సామాజిక సాధికారత పేరుతో వైసిపి చెబుతున్న యాత్రలు జనం లేక అట్టర్ ఫ్లాప్ అవుతున్నాయని తెలిపారు. ఇసుక, మద్యం, మైనింగ్, భూదందాలతో జగన్ రూ.లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. మైనారిటీల జీవన ప్రమాణాలు పెరగడానికి చంద్ర బాబు ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. అనంతరం హాజీరాబీ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్ర హజ్ కమిటీ మాజీ ఛైర్మన్ మోమిన్ అహ్మద్ ఉసేన్, హజ్ కమిటీ మాజీ డైరెక్టర్ హసన్ బాషా, టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షంశర్ ఖాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్తాఫ్ ఉసేన్, కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు అప్సర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇంతియాజ్, అధికార ప్రతినిధి ముస్తఫా, టిడిపి మైనారిటీ సెల్ తాలూకా అధ్యక్షులు హుసేన్ పీర, తురేగల్ నజీర్ అహ్మద్, కలీముల్లా, కాశీం వలీ, శాబీర్, సలాం, సలీం, బడేసాబ్, దాదావలీ, రషీద్, మాబు పాల్గొన్నారు.

కురువ మహా సింహ గర్జన వేదిక ముస్తాబు

ప్రజాశక్తి-ఆలూరు

ఎన్నికలకు మూడు నెలలు వ్యవధి ఉండడంతో ఆలూరులో ఎన్నికల వేడి పుంజుకుంటుంది. ఎన్నికల బరిలో నిలిచేందుకు కులసంఘ నాయకులు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇందులో భాగంగానే బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో మాదాసి, మాదారి కురువలు మహా సింహగర్జన చేపడుతున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని, జిల్లాలో ఒక ఎంపీ, రెండు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా కురువ సామాజికవర్గం ఐకమత్యం కోసం ఆలూరు డిగ్రీ కళాశాల ఆవరణలో కురువ మహా సింహ గర్జన సభ ముస్తాబైంది. ఈ సభకు రాష్ట్రంలోని కురువ సంఘం పెద్దలు హాజరవుతున్నట్లు తెలిసింది. సభ విజయవంతానికి శశికళ, ఆమె భర్త కృష్ణమోహన్, సంఘం పెద్దలు 20 రోజులుగా నియోజకవర్గంలో పర్యటించి, కుల బాంధవులను ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం, మాదాసి, మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ లాంటి సమస్యలను పరిష్కరించాలని మహాసభ వేదికగా డిమాండ్ చేయనున్నారు. జిల్లావ్యాప్తంగా మాదాసి, మాదారి కురువలు మెజార్టీగా ఉండడం వల్ల ఏ పార్టీ అయితే సీట్లు కేటాయిస్తారో వారిని బలపరచాలనే ఆలోచనతో కులసంఘ నాయకులు ముందుకు వెళు తున్నారు. కురువ సంఘం నాయకులు చేపట్టే మహా సింహగర్జనతో తమ సీటుకు ఎక్కడ చేటు వస్తుందోనని కొంతమంది ప్రజాప్రతినిధులు అనుకొంటున్నట్లు సమాచారం.

సభ వేదిక ఏర్పాట్లను పరిశీలిస్తున్న శశికళ కృష్ణమోహన్, సంఘం పెద్దలు

క్రిస్మస్ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

'నారాయణ'లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలోని నారాయణ పాఠశాలలో శనివారం ఎజిఎం రమేష్, రీజినల్ ఇన్‌ఛార్జీ కొండల్‌రావు, ప్రిన్సిపల్ ఎమ్‌డి.జాఫర్, జోనల్ ఇన్‌ఛార్జీ శ్రీలక్ష్మి, ఈ-చాంప్స్ ఇన్‌ఛార్జీ కృష్ణవేణి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జాఫర్, ఈ-చాంప్స్ ఇన్‌ఛార్జీ కృష్ణవేణి మాట్లాడారు. ఏసుక్రీస్తు జన్మదినం రోజున క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని చెప్పారు. క్రీస్తు చూపిన బాటలో అందరూ నడవాలని కోరారు. ఏసు జననం ప్రపంచానికి ఒక మార్గదర్శనమని, ఆయన అడుగుజాడల్లో నడిచి శాంతికి చిహ్నంగా విద్యార్థులు నిలవాలని కోరారు. విద్యార్థుల క్రిస్మస్ తాత వేషధారణ, క్రిస్మస్ ట్రీ ఆకట్టుకున్నాయి. ఎకిడ్జ్ ఇన్‌ఛార్జీ జెబా, డీన్ వీరేష్, ఎఒ రాజేంద్ర పాల్గొన్నారు.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 1వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
G.W.O.P.No.100/2023
(మైనరు అయిన సోనిక a/a 10 విషయం గురించి)
Between:
రమావత్ చందన @ పొన్నగంటి చందన ...పిటీషనర్
మరియు
రమావత్ రంజిత్ నాయక్ S/o పుల్ల నాయక్, క్రిష్ణా నగర్, కర్నూలు జిల్లా. ...రెస్పాండెంట్
పై నెంబరు O.P లో పిటీషనరు మైనరు అయిన సోనిక కు పిటీషనరును గార్డియన్‌గా నియమించమని కోరుచూ పై నెంబరు పిటీషనును దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వున్నయెడల ది.12-01-2024న ఉదయం గం 10-30 ని॥లకు పై కోర్టువారి యెదుట హాజరై మీరు గానీ లేదా మీ న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై తెలియజేసుకొనవలెను. లేనియెడల ఎవరికీ ఎట్టి ఆక్షేపణలు లేవని మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి పుత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:12-01-2024
మచిలీపట్నం,
ది.21-12-2023
తాతా రవి
పిటీషనర్ తరపు అడ్వకేట్.

అంగన్‌వాడీల సమ్మె ఉధృతం

- నంద్యాలలో ఒంటి కాలిపై నిలబడి.. - చాగలమర్రిలో దున్నపోతుకు వినతి
- రుద్రవరంలో భజన చేస్తూ నిరసన - జిల్లా వ్యాప్తంగా 12వ రోజు కొనసాగిన సమ్మె
- లబ్ధిదారులకున్న కృతజ్ఞత... సిఎంకు లేకపోవడం సిగ్గుచేటు
- ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మల

నంద్యాలలో ఒంటి కాలిపై నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - విలేకరులు

తమ సమస్యలను పరిష్కరించాలని నంద్యాల జిల్లాల వ్యాప్తంగా అంగన్ వాడీలు 12వ రోజు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో ఒంటికాలిపై నిలబడి నిరసన చేపట్టారు. బేతంచర్ల, ఆత్మకూరులో నిరసన దీక్ష, బండిఆత్మకూరు, జూపాడుబంగ్లాలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. చాగలమర్రిలో దున్నపోతుకు వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. పగిడ్యాలలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. రుద్రవరంలో భజన చేస్తూ నిరసన తెలిపారు. బేతంచెర్లలో లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు సంఘీభావం తెలియజేశారు.

నంద్యాల రూరల్ : లబ్ధిదారులకు ఉన్న కృతజ్ఞత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేకపోవడం దురదృష్టకరమని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మల విమర్శించారు. అంగన్వాడీల నిరవధిక సమ్మె శనివారం 12 రోజుకు చేరింది. నంద్యాలలోని తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్‌వాడీలు ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు కార్యదర్శి సునీత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ గత 12 రోజుల నుండి అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సచివాలయ ఉద్యోగులను పెట్టి ప్రతి ఇంటింటికి సరుకులు ఇస్తున్నా లబ్ధిదారులు తీసుకోవడం లేదని, తిరస్కరిస్తున్నారని, ఈ విషయాలను ప్రభుత్వం గమనించి ఇప్పటికైనా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి చర్చలు జరపాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.మద్దులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల సమ్మెపై స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేని పక్షంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **పాణ్యం :** పాణ్యంలోని ఎంపిడిఒ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు సమ్మెలో భాగంగా నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ యూనియన్ నాయకులు వెంకటమ్మ అధ్యక్షత నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నిర్మలమ్మ, సిఐటియు మండల కార్యదర్శి కె.భాస్కర్‌లు మాట్లాడారు. విద్యార్థి సంఘం నాయకులు ప్రతాప్, వెంకటమ్మ, స్వరూప, మరియమ్మ, ప్రభాతమ్మ, లలితమ్మ, అనసూయ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** అంగనవాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి మంజుల, నాయకురాలు లక్ష్మీదేవి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె 12రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, ప్రియాంక, రవణమ్మ, రైతు సంఘం నాయకులు సుధాకర్, (మిగతా 6వ పేజీలో...)

చాగలమర్రిలో దున్నపోతుకు వినతి ఇస్తూ అంగన్వాడీల నిరసన

సడలని సంకల్పం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

అంగన్‌వాడీల సమ్మెను నిలిపివేయాలని ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నుతున్నా, ఎన్ని చర్యలు చేపడుతున్నా వారి సంకల్పం సడలడం లేదు. తమ సమస్యలను పరిష్కరించాలని 12 రోజులుగా సమ్మె చేపడుతూనే ఉన్నారు. వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. భిక్షాటన ఎత్తుతున్నారు. ఒంటికాలిపై నిలబడి నిరసన తెలుపుతున్నారు. వంటావార్పు నిర్వహించారు. మెడకు ఉరితాళ్లలో నిరసన తెలిపారు. రోడ్డెక్కి రాస్తారోకో చేపట్టారు. అయినా ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టడం లేదు. అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం శీత కన్ను ప్రదర్శిస్తోంది. గత 12 రోజులుగా అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదు. చర్చల పేరుతో కాలయాపన చేస్తోంది. అంగన్వాడీ కేంద్రాలను తాళాలను పగలగొట్టి సచివాలయ సిబ్బందికి అప్పగించడం దారుణం. అంగన్‌వాడీలకు, సచివాలయ ఉద్యోగులకు మధ్య చిచ్చు పెట్టె ప్రయత్నం చేస్తోంది. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 వరకు అంగన్వాడీ కేంద్రాల్లోఉంటూ గర్భిణీలకు, గర్భతులకు, పిల్లలకు సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ కార్మికులపై ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది. నాడు-నేడు పనులు కూడా అంగన్వాడీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతుంది. దీని వలన అంగన్వాడీ లక్ష్యం నెరవేరే అవకాశం ఉండదు. గర్భిణీలకు, గర్భతులకు, పిల్లలకు సరైన సేవలు అందవనే వాదన వినిపిస్తుంది. అంగన్వాడీల సమస్యల పరిష్కరానికి ప్రభుత్వం చొరవ చూపాలని, తక్షణమే చర్చలు జరిపి అంగన్వాడీ వ్యవస్థను కాపాడాలని, ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ప్రభుత్వానికే నష్టమని అంగన్వాడీలు హెచ్చరిస్తున్నారు.

రేషన్ బండికి జిపిఎస్ : ఇంటి వద్దకే రేషన్ సరకులు అందించటానికి ఎండీయూ వాహనాలు తీసుకొచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటోంది. క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. గతంలో ప్రతి నెలా ఒకటో తేదీన చౌక దుకాణాల్లో సరకుల పంపిణీ ప్రారంభమయ్యేది. నెల మొత్తం కొనసాగేది. కూలి పనులు చేసుకునే వారు, ఏదైనా అవసరంపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు నెలలో ఏదో ఒకరోజు సరకులు తీసుకెళ్లే వారు. ఎండీయూ వాహనం వచ్చిన రోజు ఇంటి వద్ద లేకుంటే ఇక ఆ నెలలో సరకులు ఇవ్వడం లేదు. దీనిపై కార్డుదారులు పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రేషన్ వాహనాలకు జీపీఎస్ పరికరాలు అమర్చడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. రేషన్ వాహనాలకు జిపిఎస్ వ్యవస్థను ఆమ సంధానించి ఏమేరకు తిరుగుతున్నాయి. కార్డుదారులకు రేషన్ పంపిణీ సక్రమంగా జరుగుతోందో పర్యవేక్షించాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఒక్కో వాహనానికి రూ.10 వేలు ఖర్చు చేసి జిపిఎస్ పరికరాలను అమర్చాలని అధికారులు నిర్ణయించారు.

ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు : అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెస్) జాతీయ కౌన్సిల్ సమావేశాలు కర్నూలు నగరంలో నిర్వహించారు. మూడు రోజుల పాటు ఈ సమావేశాలు సాగాయి. తొలి రోజు ఉదయం పతాకావిష్కరణతో కార్యక్రమం ప్రారంభమైంది. అఖిల భారత అధ్యక్షులు అశోక్ థావలే అధ్యక్షోపన్యాసం చేశారు. మధ్యాహ్నం కర్నూలు నగరంలో సుందరయ్య కూడలి నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకూ భారీ రైతు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో బహిరంగ సభ నిర్వహించారు. తరువాత రెండు రోజుల పాటు కౌన్సిల్ సమావేశాలు కొనసాగాయి. మొత్తంగా 11 తీర్మానాలకు ఎఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశం ఆమోదం తెలిపింది.

అవీ..ఇవీ..అన్నీ..

కోవెలకుంట్ల మండలం వెలగటూరు గ్రామంలో సిఆర్‌పిఎఫ్ ఎఎస్ఐ జివి.సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికార లాంఛనాలతో నిర్వహించారు. కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి నుండి ప్రారంభించారు. కలెక్టరేట్ కార్యాలయంలో నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు పాల్గొన్నారు. అంతర్జాతీయ అరబిక్ దినోత్సవాన్ని సోమ వారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. శ్రీశైల క్షేత్రంలో భక్తులరద్దీ తగ్గకుండా కొనసాతోతుంది. వీధులన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించాలి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ

ప్రజాశక్తి - రుద్రవరం

హెల్త్‌కు సంబంధించిన వివిధ రకాల ఆరోగ్య కార్యక్రమాలను సరైన సమయంలో నిర్వహించాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. శనివారం మండలంలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన కొత్త భవనాలను పరిశీలించారు. అనంతరం ముకుందాపురంలో జరిగిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో ఎల్‌సిడిసి, జాతీయ ఆరోగ్య సర్వే కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు నవీన్ కుమార్, గాయత్రి, హెల్త్ సూపర్వైజర్ బాలస్వామి, సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ

పార్లమెంటు సభ్యుల సస్పెండ్ అప్రజాస్వామికం

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - నంద్యాల

పార్లమెంట్ భద్రతపై హోం మంత్రి జవాబు ఇవ్వాలని కోరిన 146 మంది లోక్ సభ, రాజ్యసభ సభ్యులను కేంద్ర ప్రభుత్వం సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం నంద్యాల పట్టణంలోని క్రాంతిరేఖ గ్రంథాలయంలో ప్రజాస్వామ్య లౌకిక ఐక్యవేదిక కన్వీనర్ ఎస్ఎండి అబులైస్, కో కన్వీనర్ పి.మస్తాన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో జమాతే ఇస్లామి అధ్యక్షులు ఎస్ .అబ్దుల్ సమద్, జమీయతుల్ వులేమా రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా ఖలీల్ అహ్మద్, ఉలేమా వల్ ఐమ్మ మౌలానా అబ్దుల్లా, బాంసెఫ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డాక్టర్ నిరంజన్, ఆవాజ్ జిల్లా కన్వీనర్ మస్తాన్ వలీ, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబా ఫకృద్దీన్, వెల్ఫేర్ పార్టీ అలీం, మౌలానా రహంతుల్లా, మునీర్, డాక్టర్ అంజద్, జబ్బార్, అబూబకర్, ఫిరోజ్ఖా సిద్దిఖి, ప్యాజ్ వాలే జాకీర్, కోహినూర్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం పార్లమెంటుకు, రాజ్యసభకు జవాబుదారీగా ఉండాలని, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష ఎంపీల హక్కు అన్నారు. అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వడం అధికార పక్షం బాధ్యత అన్నారు. బిజెపికి చెందిన ఎంపీ ప్రతాప్ సింగ్ పార్లమెంట్‌లో పొగ బాంబులు విసిరిన అగంతకులకు పార్లమెంట్లోకి పాస్‌లు ఇచ్చారని, ఈ ఎంపీని, ఏ అత్యున్నత సంస్థ పిలిపించి విచారించలేదన్నారు. 146 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ ద్వారా ప్రజాస్వామ్యం అపహాస్యం పాలయిందన్నారు. విపక్ష ముక్త సభలో ఈ ప్రభుత్వం ఇష్టానుసారం ముఖ్యమైన బిల్లులను చర్చ లేకుండా మూజువాణి ఓటుతో పాస్ చేసుకుందన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు, ప్రజాస్వామ్య లౌకిక వాదులు ఏకమై ఇవిఎంలు లేని పాత పద్ధతిలో ఎన్నికల ద్వారా ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో మాట్లాడుతున్న కన్వీనర్ అబులైస్

రైతులపై లఘు నాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థులు

'బాల అకాడమీ'లో జాతీయ రైతు దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాలలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంజివి.రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక లాంటివాడని, రైతు లేనిదే మనిషి లేడని, దేశాన్ని రక్షించే జవాన్‌లకు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే రైతన్నలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉందన్నారు. రైతు, వ్యవసాయ రంగం గురించి అంతగా ఆలోచించి వారి సమస్యల పరిష్కారానికి చరణ్ సింగ్ చేసిన సేవలకు గుర్తుగా ప్రభుత్వం ఆయన జన్మదినమైన డిసెంబర్ 23న జాతీయరైతు దినోత్సవంగా ప్రకటించిం దన్నారు. అనంతరం పాఠశాల చిన్నారులు రైతు గొప్పతనాన్ని వివరించే పాటలు, ఉపన్యాసాలు, లఘు నాటికలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బలిజల ఆర్థికాభివృద్ధికి కృషి : రమణ

ప్రజాశక్తి - అవుకు

బలిజల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తానని కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు దంతల రమణ తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన దంతల రమణ శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో బలిజల ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్పొరేషన్ ద్వారా యువతకు సబ్సిడీ రుణాలు అందించాలని కోరారు. రిజర్వేషన్ల కోసం కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో పోరాడుతానని చెప్పారు.

సుబ్బరాయుడు స్వామికి వెండి పడిగె వితరణ

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీ కొత్తూరు సుబ్బారాయుడు స్వామి వారికి కోటపాడు గ్రామస్థులు సుబ్బారెడ్డి కుమారుడు మేర్వ దేవనాథ్ రెడ్డి 950 గ్రాముల వెండి నాగ పడిగెను శనివారం వితరణగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణ స్వామి శర్మ, దేవస్థాన సిబ్బంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

26 నుండి మున్సిపల్ కార్మికుల సమ్మె

- మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీస్ అందించిన నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 26 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, మహమ్మద్ గౌస్ తెలిపారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డికి డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కె.మహమ్మద్ గౌస్, యూనియన్ కార్యదర్శి భాస్కరాచారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని మాట తప్పి ఆప్కాస్‌ను ప్రవేశ పెట్టారన్నారు. ఆప్కాస్ వద్దని, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటీ, సంక్షేమ పథకాలు అమలు, అర్హులైన వారికి స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలను ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం గత నాలుగు సంవత్సరాల కాలంలో అనేక రూపాల్లో పోరాటాలు నిర్వహించినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో ఈ నెల 26 నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్టు వీడి కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, లేకపోతే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కోశాధికారి పి.వెంకట లింగం, రామకృష్ణ, రామాంజనేయులు, మున్సిపల్ వర్కర్స్ పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** మున్సిపల్ కాంట్రాక్ట్ ఇంజనీరింగ్, శానిటేషన్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళుతున్నట్లు సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ, వ్యకాసం జిల్లా నాయకులు ఫకీర్ సాహెబ్ తెలిపారు. శనివారం మున్సిపల్ కమిషనర్ పి కిషోర్‌కు సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సుగులుర్ భాస్కర్, నాగేశ్వరరావు, అన్వర్ ఖాన్, చంద్ బాష, నాగరాజు,రామయ్య తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరులో మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీస్ ఇస్తున్న సిఐటియు నాయకులు

అన్నదాన సత్రంలో మాట్లాడుతున్న శెట్టి విజయ్ కుమార్

సమాజ సేవే ప్రధాన లక్ష్యం

- సినీ నిర్మాత, ప్రముఖ పారిశ్రామికవేత్త శెట్టి విజయ్ కుమార్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

సమాజానికి సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని సినీ నిర్మాత, ప్రముఖ పారిశ్రామికవేత్త, కాపు బలిజ సంఘీయుల అన్నసత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం పుణ్యక్షేత్రంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా శెట్టి విజయ్ కుమార్, లక్ష్మీదేవి దంపతులు, టిడిపి ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవ రాయుడులు స్వామి, అమ్మవార్లను ఉత్తర ద్వారం గుండా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రంలో కాపు బలిజ సంఘీయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ రుద్రవరం మండలం ఆలమూరు గ్రామం తన స్వగ్రామన్నారు. తనకు ఆళ్లగడ్డ నియోజకవర్గంతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. అయితే తాను గడిపిన నంద్యాల జిల్లా ప్రాంత ప్రజలకు అభివృద్ధే లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలు చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య, శివ రాయల్, అమిడాల జనార్ధన్, టిడిపి నాయకులు మర్రిపల్లె పాపిరెడ్డి, తిరుపాలు, పద్మ, ఆలమూరు ఉమా మహేశ్వర్, రామ గురప్ప, బండి రామచంద్రుడు, బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని తిమ్మనపల్లి మెట్ట దగ్గర రెండు మోటార్ సైకిళ్లు ఢీకొన్న సంఘటనలో బాలనాగమ్మ (50) మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలు.. అప్పనపల్లి గ్రామానికి చెందిన కృష్ణయ్య, లక్ష్మీ నరసమ్మ, బాలనాగమ్మలు మోటర్ సైకిల్‌పై అహోబిలం వెళుతుండగా మార్గమధ్యలో తిమ్మనపల్లి మెట్ట దగ్గర ముందు వెళ్తున్న మోటార్ సైకిల్‌ను వెనక వైపు నుంచి ఢీకొట్టింది. మోటర్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురు కింద పడ్డారు. గాయపడిన ముగ్గురిని చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ బాలనాగమ్మ కోలుకోలేక మృతి చెందింది.

పశుసంవర్ధక శాఖలో

అక్రమ క్లస్టర్ విధానాన్ని ఆపివేయాలి

- ఎపిఎన్‌జివిఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి నంద్యాల రూరల్.

రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖలో తీసుకొచ్చిన అక్రమ క్లస్టర్ విధానాన్ని తక్షణమే నిలిపివేయాలని నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరియర్స్ డిమాండ్ చేశారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఎపిఎన్‌జిఒ హోమ్‌లో నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరియర్స్ జిల్లా ఏడిహెచ్ఒసి చైర్మన్ కె.రాముడు అధ్యక్షతన నంద్యాల, ఆళ్లగడ్డ డివిజన్ల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖలో రాష్ట్రస్థాయి అధికారులు ప్రతి సంవత్సరం ఆన్లైన్ ప్రగతి నివేదికలు, గ్రామీణ రైతాంగానికి మెరుగైన పశువైద్యం అని చెబుతూ అప్ గ్రేడైజేషన్, రీ డిప్లాయిమెంట్, రీ ఆర్గనైజేషన్, రేషనలైజేషన్, ప్రస్తుతం క్లస్టర్ విధానం పేర్లతో ఈ శాఖలో అధికారుల పోస్టులను పెంచుకోవడం, క్షేత్రస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న దాదాపు 3500 మంది నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్స్ పోస్టులను తగ్గించడం ఒక అలవాటుగా మారిపోయిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఎటువంటి విధానపరమైన ఉత్తర్వులు లేనప్పటికీ అధికారులు క్లస్టర్ విధానం పేరుతో వెటర్నరీ డిస్పెన్సరీలో పని చేసే వెటర్నరీ అసిస్టెంట్‌లను, ఏరియా పశువైద్యశాలలో పనిచేసే లైవ్ స్టాక్ అసిస్టెంట్‌లను, గ్రామీణ పశు వైద్యశాలల్లో 20 నుండి 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్, వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అందరినీ రైతు భరోసా కేంద్రాలలో పని చేస్తున్న పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్లతో సమానంగా క్లస్టర్ విధానంలోకి తీసుకొచ్చేలా దుర్మార్గమైన ప్రతిపాదనలు తయారు చేస్తున్నారని చెప్పారు. ఇది చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. జిల్లా ఏడిహెచ్ఒసి చైర్మన్ కె.రాముడు మాట్లాడుతూ క్లస్టర్ విధానం పేరుతో తమ క్యాడర్లను నాశనం చేయాలనే ఆలోచనను అధికారులు విరమించు కోకపోతే రాష్ట్ర ఏపీఎన్జీవోస్ నాయకత్వం సహకారంతో ఎటువంటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పిఎల్ చంద్ర యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి వేల కోట్ల బడ్జెట్ ఉన్న పశు సంవర్ధక శాఖకు డైరెక్టర్‌గా ఐఎఎస్ అధికారిని నియమించాలని, అప్పుడు మాత్రమే ఈ శాఖలోని అన్ని స్థాయిల్లోని ఉద్యోగులకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జెవిఒ, విఎల్ఒ అసోసియేషన్ జిల్లా ట్రెజరర్ కె.రమణయ్య, సభ్యులు కె.సునీల్ కుమార్, జె.సులోచన, విశ్రాంతమ్మ, బి.జయరామ్ నాయక్, సుధాకర్ రావు, నూర్ అహమ్మద్, ముక్తియార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా చైర్మన్ వెంకటేశ్వర్లు

క్రైస్తవులకు మాజీ సర్పంచి క్రిస్మస్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - బనగానపల్లె : పట్టణంలోని క్రైస్తవులకు పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం సాయంత్రం ఆర్‌సిఎం చర్చ్ ఫాదర్స్ బాబురాజు, సిస్టర్స్ అరుణ, క్లారా, నిర్మల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలలో భాగంగా బిసి రాజారెడ్డి స్వగృహంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఫాదర్ బాబురాజు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభాకర్, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కేకులు కట్ చేస్తున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ అధికారులు

నిర్ధారించిన చార్జీలను మాత్రమే తీసుకోవాలి

- ఆటో ట్యాక్సీల నిర్వాహకులతో శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సమావేశం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలంలో నిర్ధారించిన చార్జీలను మాత్రమే ఆటోనిర్వాహకులు వసూలు చేయాలి అని శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చక్రపాణి రెడ్డి, కార్యనిర్వాహణాధికారి పెద్దిరాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ రెడ్డి లు శ్రీశైలం ఆటో నిర్వాహకులకు సూచించారు. శనివారం నాడు దేవస్థానం పరిపాలన భవనంలో ఆటో డ్రైవర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికులు, భక్తులు నుంచి ఆటో ట్యాక్సీ నిర్వాహకులు నిర్దేశించి సూచించిన చార్జీలను మాత్రమే వసూలు చేయాలని సూచించారు. ఆటో డ్రైవర్లు భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలని, ముఖ్యంగా ప్రమాదాలు జరగకుండా వేగం పరిమితిని పాటించాలని సూచించారు. గతంలో సూచించిన ఆటో చార్జీలను మాత్రమే వసూలు చేయాలన్నారు. రేట్ల పట్టికను ప్రతి ఆటోలో ప్రదర్శించాలన్నారు. రేట్లు ప్రకటించిన స్టిక్కర్లు దేవస్థానమే ఉచితంగా అందజేస్తుందని తెలిపారు.

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

ప్రజాశక్తి - గడివేముల

మండలంలోని దుర్వేసి గ్రామములో శనివారం నాడు డాక్టర్ చరణ్ సింగ్ జన్మదినమును పురస్కరించుకొని జాతీయ వ్యవసాయ రైతు దినోత్సవన్ని వ్యవసాయ అధికారి హేమ సుందర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దుర్వేసి గ్రామంలో ఈ సంవత్సరము వరి పంట సాగు చేసి ఎకరా కు దిగుబడి 35 నుంచి 40 బస్తాలు వచ్చాయి. జిల్లా వ్యవసాయ అధికారి టి. మోహన్ రావు గ్రామంలో వరి పంటలో తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడిని సాధించినటువంటి పొలంలో రైతు వెంకటసుబ్బారెడ్డి మరి అధిక దిగుబడి సాధించినటువంటి పి.వెంకట్ రెడ్డి అనే రైతుకు రైతుల సమక్షంలో గ్రామ సభలో వారిని సన్మానించి ఆ రైతుకు అభినందనలు తెలిపారు. ఇందులో రబీ పంటలో వరిని రెండవ పంటగా వేయవద్దని ఒకవేళ గొట్టు బావులు ఉన్నప్పటికీ ఆరుతడి పంటలు వేసుకోమని, రబీ కాలంలో ఈ పంట నమోదు చేసుకోవాలని రైతు భరోసా కేంద్రం ద్వారా సరఫరా అయినటువంటి ఎరువుల నిలువలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

రైతులను పట్టించుకోని ప్రభుత్వం : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

రైతులు కరువుతో అల్లాడుతుంటే వైసిపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. శనివారం మండలంలోని కటికవానికుంట గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం చెల్లించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. భూగర్భ జలాలు ఎండిపోయి నానా తంటాలు పడుతున్నా ఈ అసమర్థ ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతులు వేసిన పంటలు కాపాడుకునేందుకు ట్యాంకర్లు పెట్టి నీరు తోలుకునే దుస్థితి వచ్చినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. 2024 ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పాతపాడు సర్పంచి బెడదల మహేశ్వర్రెడ్డి, టిడిపి బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దరాజుపాలెం భూషన్న, నియోజకవర్గ ఉపాధ్యక్షులు పసుపుల బాల నాయుడు, మీరాపురం బత్తుల నారాయణరెడ్డి, పాతపాడు సుంకేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు పి.బాలరాజు యాదవ్, పెద్ది నాగయ్య యాదవ్, చెంచు బోయిన వెంకట్ రాముడు యాదవ్, నక్క బాలరాజు యాదవ్, చంద్ర యాదవ్, మల్లికార్జున యాదవ్, మీరాపురం భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి గోపాల్ రెడ్డి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల** : జగన్ ప్రభుత్వంలో పరిశ్రమలు రాక యువతకు ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వలస వెళుతున్నారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. కొలిమిగుండ్ల మండలంలోని కమ్మవారిపల్లె, లక్ష్మీపల్లె గ్రామాల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఎ.ఎం.రమేశ్వర్ రెడ్డి, నాయకులు కోటపాడు శివరామిరెడ్డి, ఎం.రామదాసు, టి.వెంకటేశ్వరరావు, ఆర్.నరసింహ, పి.వేణు మురళి, ఆది నారాయణ, లక్ష్మీపల్లె శ్రీను, రాజా, లక్ష్మి నారాయణ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బనగానపల్లె : మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి కి అభినందనలు తెలుపుతున్న టిడిపి నాయకులు

ఎస్‌సి కాలనీలో బోర్ మోటార్ బిగింపు

- తాగునీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్, ఎంపిడిఒ

బటన్ నొక్కి తాగునీటిని విడుదల చేస్తున్న పారిశ్రామికవేత్త ఆవుల వెంకటనారాయణ రెడ్డి, సర్పంచ్, ఎంపిడిఒ

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని బానకచర్ల గ్రామ ఎస్సీ కాలనీలో కొత్త బోర్ మోటార్‌ను బిగించి సర్పంచ్ ఆవుల జయసుధ, ఎంపీడీవో గోపికృష్ణ బటన్ నొక్కి తాగునీటిని వదిలారు. గత కొంతకాలంగా బోరుకు మోటర్ లేకపోవడంతో సర్పంచి ఆవుల జయసుధ, పారిశ్రామికవేత్త ఆవుల వెంకటనారాయణ రెడ్డిలు ఎస్సీ కాలనీ తాగునీటి సమస్య దృష్ట్యా బోరుకు కొత్త మోటార్‌ను బిగించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపికృష్ణ, సర్పంచ్ ఆవుల జయసుధ మాట్లాడుతూ ఈ బోరు ద్వారా దాదాపుగా 120 కుటుంబాలకు తాగునీరు అందుతుందన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య తలెత్తకుండా నీటిని సరఫరా చేయడం జరుగుతు ందన్నారు. అభివృద్ధికి ప్రజలు సహకరించాలని సమస్యలు ఉంటే తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగార్జున రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు మార్గనిర్దేశులు ఉపాధ్యాయులే

వివేకానంద విద్యా విహార్ కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్, దేవికకు ఘన సన్మానం

సన్మానం చేస్తున్న అధికారులు, నాయకులు

ప్రజాశక్తి - పాములపాడు

విద్యార్థులకు తల్లి తండ్రి తర్వాత చదువుతోపాటు సామాజిక స్పృహ సమాజంలో వారి బాధ్యత విద్యార్థుల భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మార్చేది ఉపాధ్యాయులేనని ఎంపీడీవో గోపికృష్ణ, తాసిల్దార్ రత్న రాధిక, జాతీయ బీసీ సంఘం నాయకులు నక్కల మిట్ట శ్రీనివాసులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగన్న డాక్టర్ రాయుడు, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు చలపతి, దాసు ప్రముఖులు అన్నారు. శనివారం నాడు పాములపాడు శ్రీ వివేకానంద విద్యా విహార్ నందు కరస్పాండెంట్ ఆర్ఎస్ ఆర్ గోపాల్ దేవికల సన్మాన సభకు ప్రముఖులు హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యనందించి జాతీయస్థాయిలో టాప్ 500 పాఠశాలల్లో వివేకానంద విద్యా విహారకు బ్రెయిన్ ఫీట్ ఎక్సెన్స్ అవార్డు రావడం పట్ల వక్తలు కరస్పాండెంట్ గోపాల్‌ను అభినందించారు. ఆర్ఎస్ఆర్ గోపాల్ ఆయన గతంలో ప్రముఖ పత్రికలో ఓ పాత్రికేయుగా పనిచేసే ఈ ప్రాంతంలో ఎంతో సేవలు అందించారని, అదే సేవా భావంతో పాఠశాలను పెట్టి పేద విద్యార్థులకు విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని కొనియాడారు. అనంతరం ఆర్ఎస్ఆర్ గోపాల్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ దేవికలను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాస్, సామాజిక రాయలసీమ మహాసభ మహాసభ అధ్యక్షుడు డాక్టర్ నాగన్న, నంద్యాల పార్లమెంట్ బీసీ నాయకుడు కడియం వెంకటేశ్వర్లు యాదవ్, ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి యాదవ్, అప్కాస్ డివిజన్ చైర్మన్ చలపతి, నందికొట్కూరు ప్రైవేట్ స్కూల్ అధ్యక్షుడు శివప్రసాద్, దాసు, మాజీ నీటి నిరుద్యోగుల సంఘం అధ్యక్షుడు గుంపుల వెంకటేశ్వర్లు, బీసీ సంఘం నాయకులు వాడాల నాగరాజు, మధు, ఆత్మకూరు వెంకటస్వామి గౌడు, రామకృష్ణ, వీరన్న, నందికొట్కూరు కురుమూర్తి ఉపాధ్యాయుడు సల్మాన్ ఖాన్, వెలుగోడు రఘురాముడు, డాక్టర్ నాగ శేషులు, కడియం సంపత్ కుమార్ యాదవ్, గుంజపల్లి హరికృష్ణ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి

- శ్రీశైలం, మహానందితో పాటు పలు ఆలయాల్లో వేడుకలు

శ్రీశైలంలో గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవం శనివారం ఘనం జరిగింది. తెల్లవారు జామున రావణ వాహనంపై స్వామి అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు. **మహానందిలో** సీతారామ, కోదండ రాముల వారి ఆలయంలో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి ,ధర్మకర్తలు, పెనుబడి వీరభద్రుడుల ఆధ్వర్యంలో నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, రామ పుల్లమ్మ ఆర్థిక సహకారంతో వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ అర్చకుల బృందం వేద మంత్రాల మధ్య స్వామివార్లకు ఉత్సవ పూజలు నిర్వహించారు. **బనగానపల్లెలో** వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో చైర్మన్ డాక్టర్ గాదంశెట్టి రవికుమార్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. **రుద్రవరం :** వాసాపుర వెంకటేశ్వర స్వామి ఆలయంలో, **సంజామల** మండలంలోని ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు జరిగాయి. **అవుకులో** భూలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో వైసిపి యువ నాయకులు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి, దుగ్గిరెడ్డి రవీంద్రారెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డిలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. **డోన్‌లో** సాంబశివాలయం పురోహితులు కళ్ళే శేషావళి శర్మ దంపతుల ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా దేవాలయాలను సందర్శించారు. వెంకట సుబ్బారెడ్డి దంపతులు, ఓబుల్ రెడ్డి దంపతులు, రామేశ్వరరావు దంపతులు, కిరణ్ కుమార్ రెడ్డి దంపతులు, ప్రభావతి, నాగమణి, జయంతి, ఓబులమ్మ పాల్గొన్నారు. **చాగలమర్రి** మండలంలోని మద్దూరు గ్రామంలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కమిటీ అధ్యక్షుడు దస్తగిరి, ఆలయ ఈఓ నర్సయ్య ఆధ్వర్యంలో వేదపండితులు పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి, బిజెపి ఆళ్ళగడ్డ నియోజకవర్గ ఇన్చార్జ్ భూమా కిషోర్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవరామ్‌లు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. **గడివేముల** మండలంలోని ఆలయాల్లో ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి.

డోన్‌లో వైకుంఠ ఏకాదశి వేడుకలలో శేషావళి శర్మ దంతపులు

చాగలమర్రి : పూజలు నిర్వహిస్తున్న భూమా విక్యాత్ రెడ్డి

ఎస్ఐ మారుతి శంకర్‌ను సస్పెండ్ చేయాలి

సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

సమస్యలు పరిష్కరించాలని నందికొట్కూరు పట్టణంలోని సెంటర్లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన జూపాడు బంగ్లా ఎస్సై మారుతి శంకర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని వ్యకాసం జిల్లా సహా కార్యదర్శి పీ పకీరు సాహెబ్, జిల్లా నాయకులు ఎం కర్ణ, సిఐటియు జిల్లా నాయకులు టి.గోపాలకృష్ణ, సి నాగన్న, రైతు సంఘం జిల్లా నాయకులు బెస్తరాజు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు పి మదర్ బి, శైలజ, శనివారం రూరల్ సీఐ విజయ భాస్కర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్సై మారుతి శంకర్ అంగన్వాడీ మహిళల చేయి పట్టుకుని లాగి మెడపై చేయి వేసి నెట్టి వేశారన్నారని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ, సి నాగన్న, వ్యాకాస నాయకులు కొంగర వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులపై బలవంతంగా మెడలపై చేయి వేసి తోసుకుంటూ జీపులోకి నెట్టడం దారుణం అన్నారు. నాయకులకు మూగ దెబ్బలు తగలడంతో ఆ నొప్పులకు భరించలేక స్థానిక ప్రభుత్వ ఆస్పటల్ తీసుకువెళ్లగా డాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్‌కు రెఫర్ చేశారన్నారు. ఎస్సై మారుతి శంకర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు, నాగరత్నమ్మ, సుంకమ్మ, వెంకటలక్ష్మి, అరుణ, సాయి లీల, పుష్పలత, వరలక్ష్మి, తదితర అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు. **పగిడ్యాల :** జూపాడుబంగ్లా ఎస్సై మారుతి శంకర్‌పై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐ మారుతి శంకర్ మహిళలు అని చూడకుండా దూషించడం సరికాదన్నారు.

నందికొట్కూరులో సిఐకు వినతి పత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

'ఉపాధి'లో అవినీతి జరిగితే చర్యలు

ప్రజాశక్తి -ప్యాపిలి

ఉపాధి హామీ పనులలో అవినీతి జరిగితే కఠిన చర్య తీసుకుంటామని అంబుడ్స్ పర్సన్ సురేంద్ర కుమార్ హెచ్చరించారు. నంద్యాల జిల్లా అంబుడ్స్ మ్యాన్ పర్యటనలో భాగంగా శనివారం ప్యాపిలి మండలానికి రావడం జరిగిందని మొదటగా ప్యాపిలీ గ్రామంలో నలబల్లి ఏరియాలో జరుతున్న ఉపాధి హామీ పనుల మస్టర్‌ను వారు తనిఖీ చేశారు. పని కొలతలపైన గిట్టు బాటు వేతనం పడేలా చూడాలని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే పండ్లతోటలు పరిశీలించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి ఉపాధి హామీ చట్టం నిబంధనలు అనుసరించి పురోగతి కనబరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫజల్ రెహమాన్,ఏపీ ఓ రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్ రెడ్డి, మేటీలు తదితరులుపాల్గొన్నారు.

టిడిపిలో మహిళలు చేరిక

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణానికి చెందిన మహిళలు, ఆర్ఎంపీ డాక్టర్ మీనాక్షి దేవిలు ప్రాతకోట గ్రామ టిడిపి నాయకులు ఆర్ఎంపీ డాక్టర్ నాగ శేషులు, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గిత్త జయసూర్యల ఆధ్వర్యంలో శనివారం అల్లూరు గ్రామంలో టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి మండ్రా శివానందరెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని వారికి సృష్టించారు. పార్టీలో చేరిన వారిలో పట్టణానికి చెందిన మహిళలు రుబియ, లక్ష్మి, సుమిత్ర, జ్యోతి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్త పాల్గొన్నారు.

మాండ్ర శివానందరెడ్డిని సన్మానిస్తున్న నేతలు

అంగన్‌వాడీల సమ్మె ఉధృతం

నందికొట్కూరు టౌన్ : నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ఆత్మకూరు: నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

పాములపాడు: నిరసన తెల పుతున్న అంగన్వాడీలు

5వ పేజీ తరువాయి.. సిఐటియు నాయకులు సురేంద్ర, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీల సమ్మెకు ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగన్న మద్దతు తెలియజేస్తూ దీక్షలో పాల్గొన్నారు. **బనగానపల్లె :** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరుకుంది. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. సిఐటియు నాయకులు జివి.సుబ్బయ్య మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి రోజా రమణి, సభ్యులు రమాదేవి, శశికళ, మల్లేశ్వరి, వరలక్ష్మి, మహేశ్వరి, రజియాబి, హేమలత ,సరోజ తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** మండల కేంద్రం రుద్రవరంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తల సమ్మె 12వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా అంగనవాడి కార్యకర్తలు మనోజ, బిబి, పద్మావతి ఆధ్వర్యంలో అంగన్వాడీలు భజన రూపంలో నిరసన తెలియజేశారు. **కొలిమిగుండ్ల :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు మోహానికి చేతులు అడ్డం పెట్టుకొని నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా నాయకులు పి దావీదు, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు పద్మావతి, లీలావతి, రామలక్ష్మి, త్రివేణి, రేణుక, అనిత, భాగ్యలక్ష్మి, ప్రభావతి, జ్యోతి, శ్రీలక్ష్మి, లక్ష్మీనరసమ్మ, మహాలక్ష్మి, అరుణ, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **బేతంచర్ల :** బేతంచెర్ల భారత్ బేకరీ సర్కిల్ నందు అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ కె నాగలక్ష్మి, గుల్జారుబీల ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి శేబారాణి, సిఐటియు జిల్లా నాయకులు వైబి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఎన్నికల కంటే ముందు జగన్మోహన్ రెడ్డి తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. బేతంచెర్ల లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు జె శ్రీనివాసులు, రామకృష్ణ, సంజీవ నాయుడు, లక్ష్మన్న, ఆలింబాష, వెంకటేశ్వర్లు, రామచంద్రుడు తదితరులు సంఘీభావం తెలిపారు. నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న నిరసన సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వ స్పందించకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. **బండి ఆత్మకూర్ :** అంగన్వాడీలు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేశారు. నాయకులు వసంత, వెంకటరమణ, శ్యామల, సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నమయ్య, తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** స్థానిక కేరళ ఆసుపత్రి ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియుసి సంఘాల ఆధ్వర్యంలో అంగన్వాడీలు నిరసన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పద్మావతి, సంజమ్మ, నాగమణి, వై పద్మావతి, ఏఐటియుసి నాయకులు చంద్రకళ, హిందూమతి వహిదలు మాట్లాడారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని దున్న పోతుకు వినతిపత్రాన్ని అందజేశారు. సిఐటియు డివిజన్ నాయకులు వెంక టన్న, నాయకులు బుద్ధిని నరసింహులు సంఘీభావం తెలిపి మద్దతు తెలిపారు. అంగన్వాడీలకు నిమ్మరసం ఇచ్చి సమ్మెను విరమింపజేశారు. **పగిడ్యాల:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలం చెందిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి విమర్శించారు. తహశీల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం సమర్పించారు. సాజిదాబి, వరలక్ష్మి, రాములమ్మ, పద్మావతి, ప్రభావతమ్మ, భాస్కరమణి, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు. **జూపాడుబంగ్లా మండలంలో** తాసిల్దార్ కార్యాలయం వద్ద సమ్మె కొనసాగించారు. యూనియన్ నాయకులు వెంకటరమణమ్మ, ప్రసన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం కర్ణ, సిఐటియు నాయకులు పద్మావతి, నరసింహ, రాము మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. **పాములపాడు:** అంగన్వాడీలు స్థానిక చౌడేశ్వరి ఆలయం వద్ద ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మనసు మార్చాలని అమ్మవారి దేవాలయం ముందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా మోకాళ్ళ మీద ఉండి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు శివలక్ష్మి, నాగమద్దమ్మ, నాగమణి, రవణమ్మ బాయ్, శ్రీలత అంగన్వాడి టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు. **గడివేములలో** స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు జి. వసంత లక్ష్మి అధ్యక్షతన నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్ చెన్నమ్మ, జి.వసంత లక్ష్మి మాట్లాడారు. **మిడుతూరు:** స్థానిక పాత ఎమ్మార్వో కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్స్ మోకాళ్ళ మీద కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకురాలు జి లక్ష్మి కుమారి, సిఐటియు జిల్లా నాయకురాలు జి నాగమణి, సిఐటియు మండల నాయకులు, బి వెంకట శివుడు మాట్లాడారు. **నందికొట్కూరు టౌన్ :** పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట 12వ రోజు అంగన్వాడీల సమ్మెను కొనసాగించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ, వ్యకాసం జిల్లా నాయకులు పకీర్ సాహెబ్, మదర్ బి ఈ సందర్భంగా మాట్లాడారు. యూనియన్ నాయకులు, నాగరత్నమ్మ, సుంకమ్మ, వెంకటలక్ష్మి, అరుణ, సాయి లీల, పుష్పలత, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ డి చిన్న సంజీవరెడ్డి

విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

- అధికారుల పనితీరుపై ఎంపిపి ఆగ్రహం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయనిమండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి హెచ్చరించారు. శనివారం బండి ఆత్మకూరు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి మండలంలో పనిచేస్తున్న అధికారులు సభకు ఆలస్యంగా రావడంపైన ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశానికి ఆలస్యంగా వస్తున్న అధికారులు గ్రామస్థాయిలో ప్రజలకు ఏమి సేవలు చేస్తారని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఏ విధంగా అందిస్తున్నారో అర్థం కావడం లేదని మండిపడ్డారు. సచివాలయం సిబ్బంది ప్రజలకు సేవలందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు మండల స్థాయిలో తమ దృష్టికి వస్తోందని అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖలకు చెందిన విధి విధానాలను సక్రమంగా అమలు చేసి ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని హెచ్చరించారు. అనంతరం సభలో అధికారులు తమ తమ నివేదికలను సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న గ్రామ సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు సభ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం అన్ని శాఖల అధికారులు తమ నివేదికలను సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్తు ఉపాధ్యక్షుడు రాగల వెంకటరమణ, సహకార సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రెడ్డి, బోరం శివలింగం, పిఆర్ ఏఈ వెంకటయ్య, విద్యుత్ ఎఇ ప్రసాద్ రెడ్డి, హౌసింగ్ డిఇ సుంకిరెడ్డి, వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

26న ఆడుదాం ఆంధ్ర ప్రారంభం

ప్రజాశక్తి - ఆత్మకూరు

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఈనెల 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభం చేస్తారని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి ఆడదాం ఆంధ్ర కార్యక్రమం గురించి ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రసీదు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పెనుకొండ శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఆడుదాం.. ఆంధ్ర.. ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

'ఆడుదాం ఆంధ్ర'పై ర్యాలీ

చాగలమర్రి : చాగలమర్రి పట్టణంలో ఆడుదాం ఆంధ్ర అవగాహన ర్యాలీ అధికారులు, ప్రజాప్రతినిధులు,కలసి శనివారం పురవీధుల గుండా నిర్వహించారు. సర్పంచ్ తులసమ్మ,తహసీల్దారు సుభద్రమ్మ,ఎంపీడీవో మహ బూబ్ దౌలా ఆధ్వర్యంలో పురవీధుల గుండా ర్యాలీ చేసారు. ఇన్‌చార్జ్ ఈఓ నాగమణి,పిడి దాదాపీర్,పిఈటి భారతి,ఎంపీటీసీ ఫయాజ్,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం,వార్డు సభ్యులు బ్రాందీన్, పెయింటర్ షరీఫ్, మన్సూర్, సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

చాగలమర్రి : వేషధారణలో విద్యార్థులు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో గల బర్డ్స్ హైస్కూల్ నందు కరస్పాండెంట్ పాల్ రాజా రావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఏసుక్రీస్తు గొప్పతనంను పిల్లలకు వివరించారు. అంతకుముందు పిల్లల నాటకం ద్వారా క్రిస్మస్ సారాంశాన్ని అందరికీ వివరించారు. విద్యార్థులు ఆటల పాట పోటీల్లో అందరినీ ఆకర్షించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సింధూర, బర్డ్స్ ఒకేషనల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ కిషోర్, కాలేజీ అడ్వైజర్ బాలకృష్ణ,భాస్కర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని శ్లోక సిబిఎస్ఇ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. ముఖ్య అతిథిగా సూది రెడ్డి శ్రీనివాస రెడ్డి పాల్గొని మాట్లాడారు. క్రీస్తు బోధనలైన ప్రేమ, శాంతి, కప, సర్వ ప్రాణుల పట్ల భూతదయ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాస రెడ్డి, డైరెక్టర్స్ శ్రీదేవి, కవిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** ఆత్మకూరు పట్టణంలోని జి పుల్లారెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ప్రణీత్ సాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతికి, సంతోషానికి చిహ్నం క్రిస్మస్ అని, భారతదేశం మతసామరస్యానికి ప్రతీక అన్నారు. చిన్నారులు క్రీస్తు జనన రూపకమును, తదితర వేషధారణలతో అలరించారు. అనంతరం పలు పోటీ లలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాంద్ బాష పాల్గొన్నారు.

నందికొట్కూరు టౌన్ : శ్లోక పాఠశాలలో ..

బర్డ్స్ స్కూల్‌లో